# నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

- **అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన**
- **ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి భూమి పూజ**
- **వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**




**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం ములుగు ఘనపూర్ మండలం మైలారం గ్రామంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమి పూజ నిర్వహించి పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రమాణాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల శంకుస్థాపన ఈరోజు చేసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల పిల్లలు ఒకే దగ్గర, ఒకే కుటుంబంలా చదువుకునేలా ఈ పాఠశాలలు ఉండబోతున్నాయని వెల్లడించారు. ఇలాంటి అద్భుతమైన పాఠశాలను మన భూపాలపల్లిలో ఏర్పాటు చేసుకోబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10నెలలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన, చేసిన పనులను చెప్పుకోలేక పోతున్నామన్నారు. 10నెలలోనే 10 వేల డీఎస్సీ పోస్టులు ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని కోటగుళ్లు, పాండవుల గుట్ట, గణపురం చెరువు, బుగులు వెంకటేశ్వర స్వామి, కొడవటంచ లక్ష్మి నరసింహ స్వామి ఆలయాలను అభివృద్ధి చేసుకొని టూరిజం హబ్ గా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే భూపాలపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. జాతీయ రహదారి అనుసంధానంగా భూపాలపల్లికి రింగ్ రోడ్డు నిర్మాణం, పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంట్ సమావేశాలలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కుర్తిలో వైద్య శిబిరం

**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** హనుమకొండ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్. కే.లలితా దేవి ఆదేశానుసారం శుక్రవారం మెడికల్ క్యాంపు ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్. పుట్ట మహేందర్ రావు వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. . అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసు కోవాలని, గుడ్లు, పాలు, మొదలైనవి ఎక్కువ మోతాలు తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్ పాల్గొన్నారు.






















